క్లుప్తంగా

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగదు

మన్ననూర్: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వ ర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు తగదని కాం గ్రెస్ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, రహీం, వెంకటర మణ, మల్లికార్జున్, సత్యనారాయణ మాలమ హానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దెల దివాకర్ మాట్లాడుతూ దళితుడి అయిన స్పీకర్‌పై సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడిన ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.

బీటీఎఫ్ సభ్యత్వ నమోదు

ఉప్పునుంతల: మండలంలోని పలు పాఠశా లలో గురువారం బీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భం గా బహుజన ఉపాధ్యాయ ఫెడరేషన్ (బీటీ ఎఫ్) జిల్లా అధ్యక్షులు గాజుల వెంకటేష్ హాజ రయ్యారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయు లను కలిసి సభ్యత్వ నమోదు చేయించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని కోరారు. కార్యక్ర మంలో బీటీఎఫ్ జిల్లా కోశాధికారి కరుణాకర్, నాయకులు శ్రీనివాసులు, భూపతికుమార్, ఓంకార్, వసంత్‌కుమార్, నరసింహ, కుమార్, శివకుమార్, వెంకటయ్య, మహేశ్వరం, విజ య్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ నమూనా ఇంటికి భూమిపూజ

కోడేరు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యా లయం ఆవరణలో ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణానికి ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్ గురు వారం భూమిపూజ చేశారు. 25 రోజుల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాజవర్ధన్, ఎంపీఓ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

కల్వకుర్తి రూరల్: చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని క్లాస్‌మేట్ క్లబ్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రాజేందర్ అన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు జయంతి సందర్భంగా మండలంలోని రఘుపతి పేట పదో తరగతి విద్యార్థులకు గురువారం పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారు. దాత సైదులు సహకారంతో పరీక్షా ప్యాడ్లు అం దజేసినట్లు ఆయన పేర్కొన్నారు. రవీందర్ రెడ్డి, రామకృష్ణ, అంజి, మల్లయ్య, షకీల్, తిరుపతయ్య, జయశ్రీ పాల్గొన్నారు.

కేఎల్ఐ కాల్వకు మరమ్మతు చేపట్టాలి



తాడూరు: మండలంలోని బలాన్‌పల్లి మెయిన్ కాల్వను అనుసరించుకొని ఉన్న చిన్నకా ల్వలకు మరమ్మతు లేకపోవడంతో పొలాలకు నీరు అందడం లేదని ఇటీవల రైతులు ఇరి గేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం ఏఈ శ్రీనివాసరెడ్డి కాల్వ లను పరిశీలించారు. కాల్వలో అడ్డంగా ఉన్న రాళ్లు, కంపచెట్లు, పొదళ్లను యంత్రాల ద్వారా తొలగించి నాలుగు రోజుల్లో నీరు వచ్చే విధం గా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన రైతులకు హామీ ఇచ్చారు.

ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎంపిక

నాగర్‌కర్నూల్‌రూరల్: ఫొటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను గురువారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షు డిగా రాజు, కార్యదర్శిగా కృష్ణ, కోశాధికారిగా రాఘవులు ఎన్నికయ్యారు. కొల్లాపూర్ నియో జకవర్గ అధ్యక్షుడిగా ఎండీ షబ్బీర్, అచ్చంపేట కార్యదర్శిగా బలరామ్‌లను ఎన్నుకున్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి భీమాచారి ఎన్నిక సరళిని పర్యవేక్షించారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో ప్రైవేట్ గా మామిడికాయల కొనుగోలు చేస్తున్నారు. మొత్తం మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రైతుల నుంచి టన్నుకు రూ.లక్ష చొప్పున చెల్లిస్తు న్నారు. మామిడి కాయలకు కవర్లు కట్టిన రైతుల నుంచి టన్నుకు రూ.1.40 లక్షల వరకు వ్యాపా రులు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.



ముగిసిన మంత్రాలమ్మ బ్రహ్మోత్సవాలు



పూజలందుకుంటున్న మంత్రాలమ్మ



భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయ ప్రాంగణం

కోడేరు: మండలంలోని జనుంపల్లి శివారులో వెలిసిన మంత్రాలమ్మ బ్రహ్మోత్సవాలు గురువారం తో ముగిశాయి. 12 రోజుల పాటు ఉత్సవాలు కొనసాగాయి. భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తర లివచ్చారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు గురువారం భక్తులు అమ్మవారికి గొర్రె పొటేళ్లు, కోళ్లు, బోనం కుం డలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా సౌకర్యాలు కల్పించారు. క్యూలైన్ లో వెళ్తూ అమ్మవారిని దర్శించుకున్నారు. పిల్లాపా పలను చల్లంగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. మిఠాయి, గాజుల, చిన్నారుల ఆటవస్తువులు కొనుగోలు చేస్తూ సందడి చేశారు.

సమస్యలపై సీపీఎం నాయకుల సర్వే

నాగర్‌కర్నూల్‌రూరల్: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం మండలం లోని శ్రీపురంలో సమస్యలపై సర్వే నిర్వహించారు. చిన్న చిన్న ఉమ్మడి కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీని ఏర్పాటు చేయాలని జాబ్‌కార్డ్‌తో సంబంధం లేకుం డా భూమిలేని కూలీలకు రూ.12 వేలు, రూ.4వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బాల్‌నా గులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

తెలకపల్లి: ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల నాయకుడు చిటికెల రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నం దిపేట భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఆలేరు గ్రామంలో ప్రజా సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వ హించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హు లందరికీ రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాల న్నారు. కార్యక్రమంలో కొంగరి కాశన్న, బాలస్వామి, కురుమయ్య, ప్రసాద్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

అచ్చంపేట రూరల్: అర్హులైన పేదలందరికీ ఇంటి



శ్రీపురంలో సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దేశ్యానాయక్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ్యానాయక్ మాట్లాడుతూ పట్టణంలో 2007 సంవత్సరంలో పోరాటం చేసి సాధించుకున్న ఇళ్ల స్థలాలను రద్దు చేయడం సరైంది కాదన్నారు. ఇందిరానగర్, మహేంద్రనగర్, రాజీవ్‌నగర్ కాలనీలో స్థానిక సమ స్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆర్డీఓ మాధవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో నాయకులు శంకర్‌నాయక్, నిర్మల, సైదులు, సయ్యద్, శివకుమార్, రాములు, మధు, రేవల్లి, సైదులు, వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

వెల్దండ: బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని బైరాపూర్ మాజీ సర్పం చ్ దార్ల కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బైరాపూర్ వాగు బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేప ట్టాలన్నారు. అదే విధంగా కుందారంతండా– బైరాపూర్ గ్రామాల మధ్య నిలిచిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. మధుసూధన్‌రెడ్డి, ప్రభాకర్, లింగం ముదిరాజ్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

వరి పంటల పరిశీలన



చారకొండ: మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం వ్యవసాయ అధికారి తనూజరాజ్ వరి పంటలను పరిశీలించారు. చంద్రాయన్‌ప ల్లి, సిర్సనగండ్లలో వరిపంటల సాగుపై ఆరా తీశారు. వేసవి కాలం సమీపిస్తుండడంతో భూగర్భజలాలు అడుగంటినట్లు గుర్తించారు. సాగు చేసిన వరి దాదాపుగా 23 ఎకరాల్లో వరి ఎండినట్లు గుర్తించినట్లు ఏఓ తెలిపారు. ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తామని పేర్కొన్నారు. వారి వెంట ఏఈఓలు వంశీ, మహేశ్వరి, రైతులు తదితరులు ఉన్నారు.

ఉచితంగా బ్యాంక్ ఖాతాలు



లింగాల: మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా పాఠశాల విద్యార్థులకు ఉచిత ఖాతాలను ఓపెన్ చేస్తున్నట్లు మేనేజర్ మృదుల్ మోహన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాంక్ ఖాతా ఓపెన్‌ను మేనేజర్ ప్రారంభించారు. పాఠ శాలలో చదువుతున్న 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఖాతాలను తెరిపిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం కొండయ్య, సీఎస్‌సీ మినీ పాయింట్ అరవింద్, కురుమయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా చేపట్టాలి



కల్వకుర్తి రూరల్: మండలంలోని జిల్లెల్లలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి మంజూరైన రూ.10 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం పనులను గురువారం ఎంపీడీఓ వెం కటరాములు ప్రారంభించారు. పనులను పరి శీలించి నాణ్యతగా పనులు చేపట్టాలని కోరారు. మాజీ సర్పంచ్ గుమ్మకొండ రాములు, పంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్, దేవాలయ చైర్మన్ రవి గౌడ్, నాయకులు రవి, మహేందర్, శ్రీశైలం, శ్రీరాములు తది తరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులు పరిశీలన

తిమ్మాజిపేట: మండల కేంద్రంలో జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణ పను లను గురువారం ఎంపీడీఓ లక్ష్మీదేవి పరిశీలిం చారు. మండల పరిషత్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మధ్య ప్రహరీ నిర్మిస్తున్నారు. పనులు నాణ్యతగా చేపట్టాలని ఎంపీడీఓ సూచించారు.



బాల్య వివాహాలు చట్ట విరుద్ధం



మాట్లాడుతున్న శ్రీరామ్ ఆర్య

నాగర్‌కర్నూల్ క్రైం: బాల్య వివాహాలు చట్ట విరు ద్ధమని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెం బర్ శ్రీరామ్ ఆర్య అన్నారు. గురువారం మండలం లోని శ్రీపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చైల్డ్ ఫ్రెం డ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం గురించి అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిలు 18 సంవత్స రాలు నిండిన తర్వాతనే పెళ్లి చేసుకోవాలని, బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారాన్ని 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. ఉచిత న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నంబ ర్‌కు డయల్ చేయాలన్నారు. ప్రధాన ఉపాధ్యా యుడు జి రమేష్, ప్యానల్ అడ్వకేట్స్ వి రాం బాబు, యాదగిరి, ప్యారా లీగల్ వలంటీర్లు శ్రీనివా సులు, పరశురాములు పాల్గొన్నారు.

మహిళా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



బిజినేపల్లి: మహిళా కార్మికుల సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్య క్షుడు బంగారి పర్వతాలు అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో పని చేసే ఉపాధి హామీ కూలీలను ప్రత్యే కంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. గ్రామీణ ప్రాంతాలలో పని చేసే మహిళా కూలీలు, తాపీ కార్మికుల సమస్యల కోసం తెలం గాణ ఐఎన్‌టీయూసీ ఎంతో పోరాడిందని కొనియా డారు. ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మ ణ్‌నాయక్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీశై లం, మహిళలు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

తాడూరు: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నర్సరీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎండలు తీవ్రమవుతున్న కారణంగా గ్రీన్ మ్యాట్‌ను తప్పనిసరి వినియోగించాలన్నారు. ప్రతిరోజు మొక్కలకు నీటిని పట్టాలని సూచిం చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్, సిబ్బంది, నిర్వాహకులు ఉన్నారు.



ఘనంగా హోలీ సంబరాలు



రంగుల తయారీకి మోదుగపూలు సేకరిస్తున్న కొల్లాపూర్ ప్రభుత్వ పీజీ కళాశాల విద్యార్థులు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లాలోని పలు మండ లాల్లో ముందస్తుగా హోలీ సంబరాలు నిర్వహిం చారు. కొల్లాపూర్‌లోని ప్రభుత్వ పీజీ కళాశాల, సిం గోటం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో, తాడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు హోలీ వేడుకలు నిర్వహించారు. సహజసి ద్ధమైన మోదుగ పూలతో ప్రత్యేకంగా తయారు చేసిన రంగులు చల్లుకొని నృత్యాలు చేశారు. కోడేరు మం డలంలోని రాజాపూర్ ఉన్నత పాఠశాలలో సహజ రం గుల తయారీపై ఉపాధ్యాయులు శ్రీశైలం విద్యార్థు లకు అవగాహన కల్పించారు.



తాడూరు మోదుగపూలతో రంగులను తయారు చేయిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

ఉప్పునుంతల: శాంతి భద్రతలకు విఘాతం కలుగ కుండా హోలీ పండుగ నిర్వహించుకోవాలని ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో సూచిం చారు. వాహనాలపై రంగులు వేయడం, రంగు నీటిని విసరడం నిషేధమని ఆయన తెలిపారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టొద్దని కోరారు.

ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట, కైలాసం గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గురువారం శాలివాహన సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి మొల్ల మాంబ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కవయిత్రి చిత్రపటానికి ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు దేమర్ల జగదీష్, పట్టణ అధ్య క్షుడు నరసింహ పూలమాలవేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో నాయకులు బాలస్వామి, శేఖర్, బొట్టు రాజు, లక్ష్మయ్య, సంతోష్ కుమార్, సత్యం, కిష్టయ్య, శేఖర్, పర్వతాలు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన సంఘం ఆధ్వర్యంలో..

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని పోచమ్మ చౌర స్తాలో గురువారం శాలివాహన సంఘం ఆధ్వర్యం లో మహా కవయిత్రి మొల్లమాంబ జయంతిని ఘనంగా నిర్వహించారు. మొల్లమాంబ చిత్రపటా



కల్వకుర్తిలో నివాళులర్పిస్తున్న శాలివాహన సంఘం నాయకులు

నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సం స్కృతంలో ఉన్న వాల్మీకి రామాయణాన్ని తెలు గులో మొల్లమాంబ రచించిందని కొనియాడారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు జంగయ్య, శ్రీను, మల్లేష్, బాల్‌లక్ష్మయ్య, సైదులు, అల్లాజీ, బంగారయ్య, లింగస్వామి, వెంకటేష్, శివ కుమార్, బాల్‌రాం, పర్వతాలు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి



ఏఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కందనూలు: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ జిల్లా కన్వీ నర్ శివశంకర్ డిమాండ్ చేశారు. గురువారం కలెక్ట రేట్ ఏఓ చంద్రశేఖర్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం బడ్జెట్‌లో 7 శాతం నిధులు మాత్రమే కేటాయించిందని వాటిని కూడ పూర్తిగా విడుదల చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగారు బాబు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ప్రసాద్, సం యుక్త కార్యదర్శి శారదశివ, మల్లేష్ యాదవ్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

30 శాతం నిధులు..

నాగర్‌కర్నూల్‌రూరల్: విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు.

నిరుద్యోగ భృతి ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి

కోడేరు: నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరుతూ డీవై ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్ ప్రసాద్ ఆధ్వ ర్యంలో తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి కింద ఒక్కొక్కరి రూ. 4 వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని వివరిం చారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రేమ్ రాజ్, శివయ్య, భూషన్, ధర్మేందర్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

ఉపాధికూలీలకు 200 రోజులు పని కల్పించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్యపాగ సుభాష్ డిమాండ్ చేశారు. గురువారం మండలం లోని తూడుకుర్తిలో ఉపాధి పనులను పరిశీలిం చారు. ఉపాధిలో పనిచేస్తున్న కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమిలేని కూలీలకు జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా రూ.12వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు రాములు, శివ, సురేష్, తదిత రులు పాల్గొన్నారు.

భీమ్ దీక్ష వాల్‌పోస్టర్ల విడుదల



కల్వకుర్తి రూరల్: మండలంలోని జిల్లెల్ల, మార్చాల గ్రామాల్లో భీమ్ దీక్షకు సంబంధించిన వాల్‌పోస్ట ర్లను స్వేరోస్ నాయకులు గురువారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ 15న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో నెల రోజులపాటు నిర్వహించే భీమ్ దీక్ష చేపడుతునట్లు పేర్కొన్నారు. బాల్ జంగయ్య, కిషోర్, లింగం, రమేష్, నరేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌దీక్షను విజయవంతం చేయండి

తిమ్మాజిపేట: రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే పవిత్ర భీమ్ దీక్షను విజయవంతం చేయాలని గిద్ద విజయ్ కమార్ స్వేరో పిలుపు నిచ్చారు. గురువారం మం డల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అధి కారులు, స్వేరో నాయకులతో కలిసి తహసీల్దార్ రామకృష్ణ భీమ్ దీక్ష వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు దీక్ష చేపడుతున్నట్లు తెలి పారు. స్వేరో మండల అధ్యక్షుడు శేఖర్, పలువురు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల రిలే దీక్షలు



కొల్లాపూర్: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే దీక్షలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయ కుడు మంద నర్సింహ మాదిగ మాట్లాడుతూ వర్గీక రణ అమలు చేసి ప్రభుత్వం చిత్త శుద్ధి నిరూపించు కోవాలన్నారు. నాయకులు శీలం అగ్రస్వామి, పుట్ట పాగ రాము, బత్తిని పరమేష్, ఏదుల రాముడు, బాలస్వామి ఉన్నారు.

ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలపాలని..

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీక రణ చట్టం అమలయ్యేవరకు గ్రూప్–1, 2, 3తో పాటు అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు నిర్వహిం చిన పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ గూట విజయ్ డిమాండ్ చేశారు. స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం ఎదుట రిలే నిరాహార దీక్షల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దానం జగన్‌రాజు, యాకోబు, పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

కోడేరు: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ ఎఫ్, ఎంఎస్‌పీ సంఘాల ఆధ్వర్యంలో గురువారం రిలే దీక్షలు చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్య క్షుడు మిద్దె కృష్ణయ్య, వీరపాగ శివ, ఆదిసోమనాథ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

పీఎం కిసాన్‌కు ఈకేవైసీ తప్పనిసరి

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్, కంటోనిపల్లి గ్రామాల్లో గురువారం వ్యవసాయ అధికారులు పీఎం కిసాన్, రైతుబంధు, రైతుబీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈకేవైసీ చేయిం చుకోవాలన్నారు. ఏఈఓలు సురేష్‌గౌడ్, గణేష్ తరులు ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



ధారారం పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

లింగాల: మండలంలోని ధారారం ప్రాథమిక పాఠ శాల, అవుసలికుంట ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్ర మంలో ఎంఈఓ బషీర్ అహ్మద్, హెచ్ఎం పర్వ తాలు, ఉపాధ్యాయులు రాందాస్, ప్రత్యూష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమికోన్నత పాఠశాలలో

బిజినేపల్లి: మండలంలోని కారుకొండ గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశా లలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వ హించుకున్నారు. ఎంఈఓ రఘునందన్ రావు, హెచ్ఎం రామకృష్ణ, పాఠశాల చైర్మన్ మాధవి, గ్రామస్తులు తిరుపతిరెడ్డి, మల్లేష్, చిన్న బాలయ్య, సాయిలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులుగా..

చారకొండ: మండలంలోని తిమ్మా యిపల్లిలో గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరి పాలన దినోత్సవం నిర్వహిం చారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిం చి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ ఎం రజని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదిత రులు ఉన్నారు.



తిమ్మాయిపల్లిలో..